ప్రజా ప్రభుత్వం నేతన్నలకు అండగా నిలుస్తుంది..




# బలగం TV
BALAGAM

నిజమే మా బలం.. ప్రజలే మా బలగం

ప్రజా ఆరోగ్యానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్ద పీట




BALAGAM TV DIGTAL NEWS PAPER/ balagamtv100@gmail.com

హైదరాబాద్ ఆదివారం, 08 డిసెంబర్-2024 | balagamtv100@gmail.com | పేజీలు-4

# ప్రజా సంక్షేమమే.. ప్రజా ప్రభుత్వ లక్ష్యం..

- దేశానికే తెలంగాణ పోలీస్ వ్యవస్థ ఒక రోల్ మోడల్..
- శాంతి భద్రతల కాపాడటంలో జిల్లా పోలీసు యంత్రాంగం మొదటి స్థానంలో..

**ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్**



బలగం టీవీ , రాజన్న సిరిసిల్ల : సిఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజల అభ్యున్నతికి,ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోందని, ఎక్కడైతే శాంతి భద్రతలు అదుపులో ఉంటాయో అక్కడే ప్రజా సంక్షేమం,అభివృద్ధి జరుగుతుందని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. శనివారం ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల్లో భాగంగా సిరిసిల్ల పట్టణంలో నిర్వహించిన పోలీస్ డే కార్యక్రమానికి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ అఖిల్ మహాజన్,మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం తో కలిసి హాజరయ్యారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్ మాట్లాడు తూ నేరాలు అరికట్టడంలో తెలంగాణ పోలీస్ దేశానికే రోల్ మోడల్ గా నిలుస్తుందన్నారు.ఏ ఉద్యోగంలోనైనా సెలవులు ఉంటాయి కానీ పోలీసులు వారికి సెలవు లేకుండా నిరంతరం కష్టపడతారని అన్నారు .జిల్లాలో శాంతి భద్రతలు కాపాడటంలో ఎస్పీ అఖిల్ మహాజన్ ఆధ్వర్యంలో జిల్లా పోలీస్ యంత్రాంగం ముందున్నారని అన్నారు.నేటి విద్యార్థులే రేపటి భావి భారత పౌరులు కాబట్టి వారికి సమాజం పై,పోలీస్ శాఖ పై అవగాహన కల్పించే కార్యక్రమంలో భాగంగా పోలీస్ శాఖ వినియోగిస్తున్న ఆయుధాలు వాటి పని తీరు, నెరలు చేధించడం, డిజాస్టర్ రెస్పాన్స్ టీమ్,ఆకతాయిల భారతం పట్టె షీ టీం, అల్లర్లు జరిగినప్పుడు చదరగోట్టే వాహనాలు పై అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల సందర్భంగా పోలీస్ శాఖ ప్రజలకు అందిస్తున్న సేవలపై, పోలీస్ శాఖ పనితీరు, వివిధ అంశాలపై విద్యార్థులకు విషయ పరిజ్ఞానం పెంపొందించడం కోసం స్టాల్స్ ను ఏర్పాటు చేయడం పట్ల ఎస్పీ ని అభినందించారు. ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రజాపాలన ప్రజా విజయోత్సవాల సందర్భంగా ఎస్పీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పోలీస్ విభాగాల స్టాల్స్ ను సందర్శించడం జరిగిందని, పోలీస్ శాఖ ఉపయోగిస్తూన శాంకేతిక పరిజ్ఞానం గురించి విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించడం అభినందనీయమని అన్నారు.ఈ సందర్భంగా ఎస్పీ అఖిల్ మహాజన్ మాట్లా డుతూ ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు -2024 సందర్భంగా పోలీస్ డే నిర్వహించడం జరిగిందని,అందులో భాగంగా హాజరైన విద్యార్థిని విద్యార్థులకు ఆయుధాలు పని తీరు, డిజాస్టర్ రెస్పాన్స్ టీం,బీడీ టీమ్, పోలీస్ స్టేషన్ పని తీరు, ట్రాఫిక్ నియంత్రణ, షీ టీం పని తీరు, పోలీస్ శాఖలో వినియోగిస్తున్న కమ్యూనికేషన్, ఫ్రింగర్ ప్రింట్ ,ఐటీ సెల్, సైబర్, గంజాయి నియంత్రణకు తీసుకుంటున్న చర్యలు, అల్లర్లు జరిగిన సందర్భంల్లో వినియె గించే వాహనాలకు సంబంధించిన వివిధ స్టాల్స్ ఏర్పాటు చేసి అవగహన కల్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సిఐ కృష్ణ, మొగిలి, శ్రీనివాస్, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, ఆర్.ఐ లు మధుకర్, రమేష్,లు,ఎస్ఐ లు,ప్రజాప్రతినిధులు, విద్యా ర్థిని విద్యార్థులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# వేములవాడ, సిరిసిల్ల లను జంట నగరాల్లగా అభివృద్ధి చేస్తా..

- నేత పరిశ్రమ అభివృద్ధికి ప్రభుత్వ మద్దతు
- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్




బలగంటీవీ , వేములవాడ : రాబోవు రోజుల్లో వేములవాడ, సిరిసిల్ల లను జంట నగరాల్లగా అభివృద్ధి చేసుకుందామని,నేతన్నతల 30 సంవత్సరం కల నూలు డిపోను ఏర్పాటు చేసుకున్నామని,నేత పరిశ్రమ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పూర్తి మద్దతు అందజేస్తున్నదని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రూ. 50 కోట్లు మంజూరు చేయగా, వేములవాడ మార్కెట్ యార్డ్ లో యారన్ డిపోను ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా శనివారం హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా విప్ అది శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజా పాలన ప్రజా విజయోత్సవలలో భాగంగా యారన్ డిపో ను ప్రారంభించుకోవడం శుభపరిణామని,యారన్ డిపో లో 12 మంది సిబ్బందిని నియమించామని అన్నారు.నేటి నుండి పూర్తి స్థాయిలో యారన్ డిపో అందుబాటులో కి వస్తుందని అన్నారు. నూలు డిపో ఏర్పాటుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ప్రిన్సిపాల్ సెక్రటరీ శైలజ రామయ్యర్ సహకారం ఎంతో ఉందని, సిరిసిల్ల నేతన్నల కొరకు రాష్ట్ర ప్రభుత్వం అనేక కార్యక్రమాలు తీసుకొని ముందుకు పోతుందని అన్నారు.సంవత్సరం కాలంలో చేనేత జౌళి శాఖ ద్వారా నేతన్నలకు 375 కోట్లు ఇవ్వడం జరిగిందని,గత ప్రభుత్వం నేతన్నలకు పెట్టిన బకాయిలను చెల్లించలేదని,తాము నేతన్నలకు భరోసా కల్పిస్తున్నమని అన్నారు .చేనేత క్లస్టర్ గా ఉన్న వేములవాడ కు యారన్ డిపో వస్తే కొంత మంది ఓర్వలేక పోతున్నారని, గతంలో 1000 కిలోమీటర్లు దూరం నుంచి వస్తే చూస్తూ ఉన్నవారు నేడు 10 కిలోమీటర్లు దూరం నుండి దారం వస్తే తట్టుకోలేక పోతున్నారనిఅన్నారు . టెస్కో ద్వారా 90% క్రెడిట్ పై నూలు ఇస్తున్నామని, సిరిసిల్ల నేతన్నలకి బహిరంగ మార్కెట్ లో ఉన్న రెట్ పై యారన్ ఇస్తామని అన్నారు.గత పాలకుల హయాంలో బతుకమ్మ చీరాల పేరిట నేతన్నల బతుకులు ఆగం చేసారని, మన ప్రాంతంలోని పాలిస్టర్, కాటన్ పరిశ్రమను నిలువునా ముంచారని విమర్శించారు.చేనేత కార్మికులకు అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.మన సిరిసిల్ల బ్రాండ్ ఇమేజ్ పెంచేలా కృషి చేయాలని, యారన్ డిపో ను రూ.50 కోట్ల నుండి 100 కోట్లకు పెంచేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమం లో జౌళి శాఖ డిప్యూటీ డైరెక్టర్ అశోక్ రావు, ఏడి సాగర్, గ్రంథాలయ చైర్మన్ నాగుల సత్యనారాయణ, మార్కెట్ కమిటీ చైర్మన్ రాజు, మున్సిపల్ వైస్ ఛైర్మెన్ బింగి మహేష్, వైస్ చైర్మన్ కనికరపు రాకేశ్ తదితరులు పాల్గొన్నారు.

## గాంధీ భవన్ వెలవెల! తెలంగాణ భవన్ కళకళ!!



హైదరాబాద్-జనప్రజావాణి, డిసెంబర్-07ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. ఈ ఏడాది పాలనలోనే తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వంపై మనసు విరిగిందని.. మళ్లీ అధికారం కేసీఆర్కే దక్కుతుందని ఓ సర్వే ప్రతినిధి చెప్పినట్లు కేటీఆర్ చెప్పారు. హైదరాబాద్లోని తెలంగాణ భవన్లో శనివారం కాంగ్రెస్ ఏడాది పాలనపై బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ ఆధ్వర్యంలో రూపొందించిన షార్ట్ ఫిల్మ్ను ప్రదర్శించారు. నమ్మి వానబోస్తే షార్ట్ ఫిల్మ్ ప్రివ్యూ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. సూటిగా, సుత్తి లేకుండా సామాన్యుడికి అర్థమయ్యే విధంగా ఈ షార్ట్ ఫిల్మ్లో స్పష్టంగా చెప్పారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై తెలంగాణ ప్రజలు రగిలిపోతు న్నారు. అసెంబ్లీ సమావేశాల్లో ప్రజా సమస్యలను లేవనెత్తుతాం. ప్రజల తరపున ప్రభుత్వంపై తప్ప కుండా పోరాటం చేస్తామన్నారు కేటీఆర్. "లగచర్ల దాడి ఘటనను రేవంత్ రెడ్డి ఎలా మార్చారో చెప్పిన కేటీఆర్!" మనకు అధికారం మాత్రమే పోయింది.. పోరాట యావ, చేవ పోలేదన్నారు కేటీఆర్. ప్రజల్లో అభిమానం ఏ మాత్రం తగ్గలేదు.. పెరిగింది అని కేటీఆర్ స్పష్టం చేశారు.

# కేసీఆర్ పాలనలో నిర్లక్ష్యానికి గురైన తెలంగాణ

- నల్గొండ జిల్లా కేంద్రంలోని మెడికల్ కాలేజీ ప్రారంభోత్సవం లో సీఎం రేవంత్ రెడ్డి
- తెలంగాణ ఉద్యమంలో నల్గొండ పాత్ర మరవలేనిది



నల్గొండ డిసెంబర్-07 : బీఆర్ఎస్, బీజేపీలపై సీఎం రేవంత్ రెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. శనివారం నల్గొండ జిల్లా కేంద్రంలోని మెడికల్ కాలేజీ ప్రారంభోత్సవం, నర్సింగ్ కాలేజీలకు శంకుస్థాపన చేశారు. సీఎం రేవంత్ రెడ్డి. అనంతరం గంధంవారి గూడెంలో నిర్వహించిన బహిరంగ సభలో సీఎం రేవంత్ ప్రసంగించారు. తెలంగాణ ఉద్యమంలో నల్గొండ పాత్ర మరువలేనిదన్నారు. ఉద్యమంలో ఆత్మబలిదానం చేసుకున్న శ్రీకాంతాచారి నల్గొండవాడేనని సీఎం రేవంత్ అన్నారు. నల్గొండలో అడుగుపెట్టినప్పుడల్లా సాయుధ రైతాంగ పోరాటం గుర్తుకు వస్తుంద న్నారు సీఎం రేవంత్. నిజాంనే పరిగెత్తించారని అన్నారు. 2014 జూన్ 2కు ఎంత ప్రాధాన్యత ఉందో.. 2023 డిసెంబర్ 7కు అంతే ప్రాధాన్యత ఉందన్నారు. తెలంగాణ కోసం పదవీ త్యాగం చేసిన మహా నుభావుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని కొనియాడారు. తెలంగాణ వచ్చే వరకు మంత్రి పదవి అవసరం లేదని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి రాజీనామా చేశారని ప్రశంసించారు. "నా చేతిలో తెలంగాణ వీలునామా " కేసీఆర్.. ఎందుకలా? నల్గొండలో కృష్ణా జలాలు ప్రవహిస్తే ఫ్లోరైడ్ సమస్య తీరుతుందని ప్రజలు భావించారని.. కానీ, కేసీఆర్ పాలనలో నల్గొండ జిల్లా నిర్లక్ష్యానికి గురైందని రేవంత్ అన్నారు. ఉమ్మడి పాలనలో కంటే కేసీఆర్ పాలనలోనే నల్గొండకు అధిక నష్టం జరిగిందని విమర్శించారు. ఏడాదిలో ఏనాడైనా కేసీఆర్ ప్రతిపక్ష నేత పాత్ర పోషించారా? అని రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. గెలిస్తే ఉప్పొంగడం.. ఓడితే కుంగిపోవడం కేసీఆర్ స్థాయికి తగదని అన్నారు. గతంలో తాము ఎమ్మెల్యేగా ఓడిపోయినా.. ప్రజల్లో ఉండి ఎంపీగా గెలిచినట్లు తెలిపారు. కేసీఆర్కు ఒక్కటే చెబుతున్నా.. గెలిస్తే అధికారం చలాయిస్తాం.. ఓడిపోతే ఫాంహౌస్కే పరిమతమవుతామనే విధానం సరికాదన్నారు. ఓ గాలి బ్యాచ్ను కేసీఆర్ ప్రజలపైకి వదిలారని సీఎం రేవంత్ రెడ్డి బీఆర్ఎస్ కీలక నేతలను ఉద్దేశించి విమర్శించారు. ప్రభుత్వం ఏ అభివృద్ధి పని చేపట్టినా అడ్డుకుంటున్నారని మండిపడ్డారు. దేశ చరిత్రలో ఏడాది పాలనలో 55 వేల ఉద్యోగాలు ఇచ్చిన ఘనత తమ ప్రభుత్వాని దేనని చెప్పారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఏడాదిలో 55 వేల ఉద్యోగాలు ఇచ్చారా? అంటూ ప్రధాని మోడీని ప్రశ్నించారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో 55 వేల ఉద్యోగాలు ఇచ్చారని నిరూపిస్తే ఢిల్లీలో క్షమాపణలు చెబుతానని రేవంత్ రెడ్డి సవాల్ విసిరారు.

# బీసీలకు 42శాతం రిజర్వేషన్స్‌తో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలి


- బీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మాండ్లు



బలగం టీవీ , సిరిసిల్ల : బీసీల న్యాయభద్ధమైన ప్రధాన సమస్యల పై అధ్యయనం చేసి అమలుకు సిఫారస్ చేయాలని కరీంనగర్ కలెక్టరెట్ లో నిర్వహించిన బహిరంగ విచారణలో బీసీ డెడికేటెడ్ కమిషన్ చైర్మన్ బి వెంకటేశ్వర రావు కు విజ్ఞప్తి చేసినట్లు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధి కార ప్రతినిధి పర్శ హన్మాండ్లు తెలిపారు, శనివారం రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రం లోని బీసీ భవన్ లో ఏర్పాటుచేసిన విలేక రుల సమావేశం లోపర్శ హన్మాండ్లు మాట్లాడుతూ స్థానిక సంస్థల్లో బీసీలకు జనాభా దామాషా ప్రకారం రాజకీయంగా 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలనీ అన్నారు.విద్యా, ఉద్యోగాలలో కూడా బీసీ రిజర్వేషన్లను 27శాతం నుండి 42 శాతముకు పెంచాలనీ, సహకార బ్యాంకు ఎన్నికలలో బీసీ రిజర్వేషన్లను అమలు చేయాలని డిమాండ్ చేశారు.దళిత్ ఇండియన్ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ డిక్కీ తరహాలోనే,బీసీ ఇండియన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ బిక్కీ ని ప్రభుత్వం ఏర్పాటు చేయాలని అన్నారు.ప్రతి ఆర్థిక సంవత్సరం బీసీల సంక్షేమానికి రాష్ట్ర బడ్జెట్లో 50 శాతం నిధులు కేటాయించాలని, ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ తరహాలోనే బీసీ సబ్ లను ప్రవేశపెట్టాలని అన్నారు.ప్రతి ఆర్థిక సంవత్సరం బీసీ,ఎంబీసీ సంచార జాతుల కార్పొరేషన్లకు పదివేల కోట్లు కేటాయించాలని, బిసి ఫెడరేషన్ లను కార్పొరేషన్ గా మార్చాలని ఇప్పటివరకు కార్పొరేషన్ లేనటువంటి కులాలకు బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని అన్నారు.బీసీ విద్యార్థులకు పదివేల నిబంధన ఎత్తివేయాలని,ఎస్సీ ఎస్టీ మైనార్టీ విద్యార్థుల వలె ఉన్నత విద్యను అభ్యసిస్తున్న బీసీ విద్యార్థులకు మొత్తం ఫీజుల రియంబర్స్మెంట్ అమలు చేయాలని అన్నారు.రాష్ట్ర రాజధాని హైదరాబాదులో 10 ఎకరాల ప్రభుత్వ స్థలంలో మహాత్మ జ్యోతిబాపూలే, సావిత్రిబాయి పూలే నాలెడ్జ్ సెంటర్ ను ఏర్పాటు చేయాలని, రాష్ట్రంలో అంబేద్కర్ భవన్లో లాగా ప్రతి జిల్లా నియోజకవర్గ మండల కేంద్రాల్లో పూలే భవన్ లు నిర్మించాలని అన్నారు.దళిత బంధు తరాలోని బీసీ బందు ఏర్పాటు చేయాలని బీసీ కుల వృత్తుల ఆధునీకరణకు బీసీల స్వయం ఉపాధికి 100% సబ్సిడీతోటి ప్రతి బీసీ కుటుంబానికి 100% సబ్సిడీతో 10 లక్షల రుణాలను మంజూరు చేయాలని అన్నారు.బీసీ మహనీయులైన మహాత్మ జ్యోతిబాపూలే సావిత్రిబాయి పూలే పేరుతో జాతీయ అవార్డులు ప్రకటించాలన్నారు, పూలే సావిత్రిబాయి పూలే శృతి వనాన్ని ఏర్పాటు చేసి అందులో వారినిలువెత్తు విగ్రహాలను నెలకొల్పాలని, జాతీయ ప్రాజెక్టులకు వారి పేరు పెట్టాలని అన్నారు.ఈ డబ్ల్యూ ఎస్ రిజర్వేషన్లు రద్దు చేయాలని, ఐదు శాతం జనాభాలేని వారికి 10 శాతం రిజర్వేషన్లు కల్పించడం వలన బీసీలు అత్యధికంగా నష్టపోతున్నారని,వాటి పై పునః పరిశీలన చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు వీరవేని మల్లేశ్ యాదవ్, సిరిసిల్ల పట్టణ అధ్యక్షులు తడుక కమలాకర్ నాయకులు కందుకూరి రామాగౌడ్, బచ్చు ప్రసాద్, సామల తిరుపతి, కొండ విజయ్, చిందం శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# వాహనాలకు నంబర్ ప్లేట్ లేకుంటే చర్యలు తప్పవు..

**సిరిసిల్ల రూరల్ సిఐ మొగిలి.**



బలగం టీవీ,ముస్తాబాద్

వాహనాలకు నంబర్లు తొలగించిన, ఏర్పడకుండా మార్ఫింగ్ చేసిన చట్ట రీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని సిరిసిల్ల రూరల్ సిఐ మొగిలి ఓ ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా సిఐ మొగిలి మాట్లాడుతూ ముస్తాబాద్ ఎస్ఐ గణేష్ తన సిబ్బందితో శుక్రవారం వాహనాల తనిఖీ చేస్తు ఒడగా మహేంద్ర బొల్లెరో వాహనం, నెంబర్ ప్లేట్ ఏర్పడకుంగా రెండు అ క్షరాలను తీసేసివస్తుండగా, వాహనాన్ని ఆపే క్రమంలో పోలీస్ వారిని చూ సి, డ్రైవర్ వాహనంను అక్కడే వదిలి పెట్టి పారిపోగా ఎస్ఐ వాహ నం తనిఖీ చేసి,సెజ్ చేయగా, వాహన నెంబర్ ప్లేట్ ను ఏర్పడకుండా అక్ష రాలు తీసేసి నడుపుతు పారిపోయిన డ్రైవర్ పై చీటింగ్ కేసు నమోదు చేసి, దర్యాప్తుచేస్తున్నామని అని ఓలిపారు. వాహన దారులు నెంబర్ లేకుండా, నం బర్ ప్లేట్ ఏర్పడకుండా ఏదైనా అడ్డుపెట్టిన, సగం నంబర్లు తొలగించి వా హనంనడిపితేచీటింగ్కెసులు నమోదు చేయడం జరుగుతుందని తెలిపినారు.

## ఘనంగా మాజీ రాజ్యసభ సభ్యులు జోగినిపల్లి సంతోష్ కుమార్ జన్మదిన వేడుకలు




బలగంటీవీ , బోయినిపల్లి

పర్యావరణ పరిరక్షణ కోసం పరిపడే ప్రకృతి ప్రేమికులు గ్రీన్ ఇండియా ఛాలెంజ్ సృష్టికర్త నాయకులు మాజీ రాజ్యసభ సభ్యులు జోగినిపల్లి సంతోష్ కుమార్ జన్మదిన వేడుకలను రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మొక్కలు నాటి, కేక్ కట్ చేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కత్తెరపాక కొండయ్య, మాజీ జడ్పీటీసీ లచ్చిరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ కొనుకటి నాగయ్య, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లెంకేల సత్యనారాయణ, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు అనుముల భాస్కర్ రెడ్డి, గుంటి శంకర్, నిమ్మ శ్రీనివాస్ రెడ్డి, ఐరెడ్డి మల్లారెడ్డి, ముద్దం రవి, భీమనాథుని రమేష్, మాజీ సర్పంచ్ చిందం రమేష్, మాజీ సర్పంచ్ అరేపల్లి రాజు,కట్ట లింగయ్య అమ్మద్ హుస్సేన్, రాజు,జగన్, మరియు బిఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొని మొక్కలు నాటి కేక్ కటింగ్ చేయడం జరిగింది.

## ఆటో డ్రైవర్ల సమ్మె..రొడ్డెక్కని ఆటోలు




బలగం టీవీ , బోయినిపల్లి

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలంలో ఆటో డ్రైవర్ల సమ్మెతో ఆటోలు రోడ్ ఎక్కలేదు.మండల వ్యాప్తంగా సమ్మె నిర్వహించడంతో ప్రయాణికులు చాలా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.ఈ సందర్భంగా ఆటో యూనియన్ అధ్యక్షులు అంజయ్యతో పాటు పలువురు మాట్లాడుతూ: ప్రభుత్వం ఉచిత బస్సు సౌకర్యం తీసివేసి, ఆటో కార్మికుల బ్రతుకులను కాపాడాలని కోరారు. అదేవిధంగా ప్రభుత్వం పరిపాలిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి, రవాణా శాఖ మంత్రి,ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం అవుతున్నప్పటికీ ఎంతోమంది ఆటో డ్రైవర్స్ మరణం చెందడం జరిగిందని, అదేవిధంగా మా బ్రతుకులతో ఆడుకోవద్దని,రెక్క ఆడితే కానీ డొక్కాడని పరిస్థితుల్లో ఉన్నామని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి,ఉచిత బస్సు సౌకర్యాన్ని తొలగించాలని కోరారు.ఆటో డ్రైవర్లు ఫైనాన్స్ లు డబ్బులు కట్టలేక ఆటోలను అమ్ముకొని ఆత్మహత్యకు ఎంతోమంది పాల్పడ్డారన్నారు.

## దివ్యంగులు, మహిళలు, ట్రాన్స్ జెండర్ల సమస్యలు పరిష్కరిస్తా...

- స్వయం ఉపాధి కల్పించేందుకు చర్యలు
- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్



బలగం టీవీ , సిరిసిల్ల : దివ్యంగులు, మహిళలు, ట్రాన్స్ జెండర్ల స్వయం ఉపాధి కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు . శనివారం ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ ఆద్వర్యంలో రూ. 4.5 కోట్లతో మెడికల్ కళాశాల ఎదురుగా ఏర్పాటు చేసిన పెట్రోల్ బంక్ ను ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, చొప్పదండి, మానకొండూరు ఎమ్మెల్యేలు మేడిపల్లి సత్యం, కవ్వంపల్లి సత్యనారాయణ, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా విప్ అది శ్రీనివాస్ మాట్లాడుతూ డిస్ట్రిక్ట్ అడ్మినిస్ట్రేషన్ ఆద్వర్యంలో నిర్మించిన బంక్ లో దాదాపు 24 మంది దివ్యంగులు, మహిళలు, ట్రాన్స్ జెండర్ల కు ఉపాధి కల్పించామని అన్నారు . ప్రభుత్వ అవసరాలకు ఇదే బంక్ నుంచి పెట్రోల్, డీజిల్ ఇక్క డే కొనుగోలు చేయాలని, ఈ బంక్ దేశం, రాష్ట్రంలోనే మొదటిదని అన్నారు దివ్యంగులు, మహిళలు, ట్రాన్స్ జెండర్ల సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం చొప్పదండి, మానకొండూరు ఎమ్మెల్యేలు మేడిపల్లి సత్యం, కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ బంక్ ప్రారంభించేందుకు కృషి చేసిన కలెక్టర్ ను అభినందించారు. బంక్ సరిగా కొనసాగేలా, అభివృద్ధికి సిబ్బంది పనిచేయాలని, దీని అభివృద్ధితో మీ అందరికీ ఉపాధి లభిస్తుందనిఅన్నారు .ఈ కార్యక్రమం లో జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీ రాజం, జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ, సిరిసిల్ల మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ స్వరూప రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ఆరోగ్యనికి రాష్ట ప్రభుత్వం పెద్ద పీట



- నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో తీసుకెళ్తా..
- ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్

బలగం టీవీ , చందుర్తి:

ప్రజా ఆరోగ్యానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్ద పీట వేస్తోందని,కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజలకు వైద్యం అందుబాటులోకి ఉంచాలని సంకల్పిస్తుందని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. శనివారం చందుర్తి మండల కేంద్రంలో రూ. 1 కోటి 56 లక్షలతోప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని నిర్మించగా, విప్ అది శ్రీనివాస్,కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా విప్ మాట్లాడుతూ ఈ ప్రాంతంలో పేద ప్రజలకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు . రాష్ట్ర ప్రభుత్వం ఇటీవలే ప్రజా ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని సుమారు 240 పై చీలుకు నూతన అంబులెన్స్ లను మంజూరు చేసిందని, అందులో భాగంగా రుద్రంగి,కొనరావుపేట మండల కేంద్రాలకు అంబేలెన్సు లను మంజూరు చేశామని, అదేవిధంగా రుద్రంగి మండల కేంద్రంలో 1.50 కోట్లతో నూతన ఆసుపత్రి నిర్మాణానికి భూమి పూజ నిర్వహించామని అన్నారు .ఈ ఏడాది ఇప్పటివరకు వివిధ శాఖల్లో దాదాపు 55000 ఉద్యోగాలు భర్తీ చేశామని, వాటిలో 12 వేల టీచర్ ఉద్యోగాలు భర్తీ చేస్తామనిఅన్నారు . ఆనాడు వైఎస్ రాజశేఖరరెడ్డి మాల్యాల గ్రామానికి వచ్చి 1737 కోట్ల తో సాగునీటి ప్రాజెక్టులకు అంకురార్పణ చేసారని,ఆనాడు పేద ప్రజల కోసం 2 లక్షల రాజీవ్ ఆరోగ్య శ్రీ ప్రారంభం చేసుకొని నేడు దానిని 10 లక్షల వరకు పెంచడం జరిగిందని అన్నారు ..ప్రజా ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ సహకారంతో ఎప్పటి వరకు ముఖ్యమంత్రి సహాయనిది ద్వారా 800 కోట్ల మంజూరు చేయడం జరిగిందని అన్నారు.ఎమ్మెల్యే గా గెలిచిన నాటి నుంచి ఎల్వోసి, ముఖ్యమంత్రి సహాయనిది ద్వారా సుమారు 10 కోట్లు మంజూరు చేయడం జరిగిందని అన్నారు..రాజకీయంగా జన్మనిచ్చిన చందుర్తి మండలాన్ని ఎప్పుడు కూడా మరిచిపోనని,ఒక్క ఒక్కో మెట్టు ఎక్కుతూ ఇంత వరకు వచ్చనని అన్నారు.చందుర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని త్వరలోనే 30 పడకల ఆసుపత్రికి మార్చు నాకు కృషి చేస్తానని,రుద్రంగి మండల కేంద్రానికి 42 కోట్లతో అడ్వాన్స్ డ్ టెక్నాలజీ సెంటర్ ను మంజూరు చేసినట్లు పేర్కొన్నారు..గత ప్రభుత్వం గల్ఫ్ కార్మికులను మోసం చేసిందని ,కానీ ప్రజా ప్రభుత్వం గల్ఫ్ కార్మికుల సంక్షేమం కోసం కృషి చేస్తుందని, తెలంగాణ రాష్ట్రంలో మొదటి ఎక్సగ్రెసియా చెక్కును వేములవాడ నియోజకవర్గ పరిధిలోనే ఇచ్చామని,జిల్లాలో 17 మందికి ఇవ్వడం జరిగిందని అన్నారు..రైతులకు ఏక కాలంలో2 లక్షల రుణమాఫీ చేసాం అని అన్నారు.

. గతంలో ఎమ్మెల్యే కాకున్నా ఒకే మండలంలో రెండు జూనియర్ కాలేజ్ లను మంజూరు చేయించనని తెలిపారు..మొన్నటి రోజున మాల్యాల గ్రామంలో నూతన బ్యాంక్ మంజూరు చేశానని,తనను ఉమ్మడి ఆస్తిగా భావించాలని తనద్వారామన ప్రాంతాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో తీసుకెళ్తానని అన్నారు.ఈ కార్యక్రమం లో ఆర్డిఓ రాజేశ్వర్,జిల్లా వైద్య అధికారి వసంత రావు,మండల వైద్య అధికారి సంపత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ప్రభుత్వం నేతన్నలకు అండగా నిలుస్తుంది..





- ఆర్థిక క్రమశిక్షణను పాటిస్తూ గ్యారెంటీ పథకాల అమలు
- నేతన్నలకు ఉపాధి కల్పించేందుకు ప్రత్యేక ఆర్డర్లు అందిస్తాం
- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

బలగం టీవీ , రాజన్న సిరిసిల్ల :

గత ప్రభుత్వం అవలంబించిన ఆర్థిక విధానాల ద్వారా రాష్ట్రం చాలా నష్టపోయిందని, ఆర్థిక వ్యవస్థ బాగు చేస్తూ గ్యారెంటీ పథకాలను అమలు చేస్తామని,ఒకటే రోజు అద్భుతాలు సాధ్యం కావని, భవిష్యత్తులో ప్రజలకు ఇచ్చిన ప్రతి మాట నెరవెరుస్తామని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు.శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని చేనేత జౌళి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజాపాలన ప్రజా విజయోత్సవాల కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్య నారాయణ, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝు లతో కలిసి పాల్గొన్నారు. ప్రజాపాలన ప్రజా విజయోత్సవాల కార్యక్రమా న్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. టెక్స్ టైల్ పార్కులో శిక్షణ పొందిన మహిళలకు సర్టిఫికెట్లు, టెక్స్ పోర్ట్ కంపెనీ లో ఉద్యోగాలు సాధించిన మహిళలకు నియామక పత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ గత సంవత్సర కాలంలో ఆర్థిక ఇబ్బందులు ఉన్న సంక్షేమం, అభివృద్ధి సమకాలికంగా భావిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలన సాగించారని అన్నారు. నేతన్నలు,మహిళలు యువకులు, రైతులు మొదలగు అన్ని వర్గాల అభ్యున్నతి కోసం ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని, దీనికి నిదర్శనంగా 700 కోట్ల పై చిలుకు పనులకు సీఎం ఇటీవలే శంకుస్థాపన చేశారని, సిరిసిల్ల జిల్లాకు దాదాపు 1000 కోట్లను సీఎం కేటాయించారని అన్నారు. సిరిసిల్ల కు సంబంధించి సాగు నీరు అందించే ప్యాకేజీ 9 పనులు , చోప్పదండి సంబంధించి శ్రీపాద ఎల్లంపల్లి పనులు వేగవంతం చేస్తున్నామని అన్నారు. సిరిసిల్లలో నేతన్నలకు గత ప్రభుత్వం పెట్టిన బకాయిలను పూర్తి స్థాయిలో చెల్లించడం జరిగిందని అన్నారు. గత సంవత్సర కాలంలో నేతన్న లకు దాదాపు 370 కోట్లు అందించామని అన్నారు.

టెస్కో ద్వారా గోడౌన్ల ఆధునీకరణ కాకుండా మర మగ్గాలకు త్రిఫ్ట్ నిధుల క్రింద 36 కోట్ల 44 లక్షల సబ్సిడీ సబ్సిడీ, నేతన్న భీమా క్రింద రెండు కోట్ల 15 లక్షల రూపాయలు విడుదల చేశామని, నూలు సబ్సిడీ క్రింద 6 కోట్ల 32 లక్షలను ప్రజా ప్రభుత్వం అందించి నేతన్నలకు అండగా నిలిచిందని, ప్రజల చిరకాల ఆకాంక్షను నెరవేరుస్తూ వేములవాడలో ఏర్పాటు చేసిన నూలు డిపో ద్వారా నేతన్నలకు నూలు అందించడం జరుగుతుందని అన్నారు. 50 కోట్ల నూలు డిపో ను భవిష్యత్తులో 100 కోట్లకు విస్తరిస్తామని, నేతన్న లకు పని కల్పించేందుకు చర్యలు తీసుకుంటూ మహిళా సంఘాలకు 2 చీరలు అందించే ఆర్డర్ ను కూడా నేతన్నలకు అందిస్తామని అన్నారు. ప్రభుత్వానికి సంబంధించిన ఇతర ఆర్డర్లు కూడా నేతన్నలకు అందించేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు.

ప్రభుత్వం ఐటిఐ కేంద్రాలను 4 వేల కోట్ల ఖర్చు చేసి అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ లు గా తీర్చిదిద్దుతూ యువతకు వివిధ రంగాలలో నైపుణ్య శిక్షణ అందిస్తున్నామని, అదే సమయంలో క్రీడలను ప్రోత్సహిస్తూ స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు తీసుకుం టుందని అన్నారు. ప్రజల కోసం ప్రభుత్వం పనిచేస్తుంటే ప్రతిపక్షాలు వాట్సప్ యూనివర్సిటీ ద్వారా అబద్ధాలను ప్రచారం చేస్తున్నాయ ని దీనిపట్ల అప్రమత్తంగా ఉండాలని అన్నారు.పేదలకు ఇచ్చిన మాట ప్రకారం 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయల కే గ్యాస్ సిలిండర్ సరఫరా, ఆరోగ్యశ్రీ కింద 10 లక్షల వరకు కార్పొరేట్ ఆసుపత్రి లలో ఉచిత వైద్యం, మహిళల ఉచిత బస్సు ప్రయాణం వంటి పథకాలను అమలు చేస్తున్నామనిఅన్నారు.గత ప్రభుత్వం నిర్లక్ష్యం వహించిన వేములవాడ ఆలయ అభివృద్ధిని దాదా పు 100 కోట్లతో ప్రజా ప్రభుత్వం చేపట్టిందని అన్నారు. సమగ్ర శిక్ష అభియాన్, సంక్షేమ శాఖలకు అవసరమయ్యే స్కూల్ యూనిఫార్మ్ ఆర్డర్లను నేతన్నలకు అందించామని అన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్, సిరిసిల్ల పట్టణ మున్సిపల్ చైర్ పర్సన్ కళా చక్రపాణి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ స్వరూప, చేనేత జౌళి శాఖ అధికారులు, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆటల పోటీలు




బలగంటీవీ, బోయినిపల్లి

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం. సి.ఎం-కప్ 2024 గేమ్స్ సందర్బంగా శనివారం రోజున ఉదయం కోదురుపాక మరియు అన్ని గ్రామాలలో కబడ్డీ, కోకో, వాలిబాల్ ఆటల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యం.పి.డి.ఓ బీమా జయశీ, యం.ఈ.ఓ శ్రవణ్ కుమార్, పి.ఈ.టిలు మరియు పంచాయతి కార్యదర్శులు, పాల్గొన్నారు.

## ఆటో కార్మికుల డిమాండ్లను పరిష్కరించాలి



బలగం టీవీ , సిరిసిల్ల :

ఆటొ కార్మికుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని బీ ఆర్ టీ యు జిల్లా అధ్యక్షులు వెంగళ శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఆటో కార్మికుల డిమాండ్లను పరిష్కరించాలంటూ శనివారం సిరిసిల్ల పట్టణంలో ఆటోలు బంద్ నిర్వహించి, నిరసన చేపట్టారు.ఈ సందర్భంగా భారత రాష్ట్ర ట్రేడ్ యూనియన్ జిల్లా అధ్యక్షులు వెంగళ శ్రీనివాస్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మహాలక్ష్మి పథకంలో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ఏర్పాటు వల్ల ఆటొ కార్మికులకు ఉపాధి దెబ్బతిని తీవ్రంగా నష్టపోవడం జరిగిందని అన్నారు. దీనివల్ల కుటుంబాన్ని పోషించుకోలేక,ఆటొ కిస్తీలు కట్టలేక అప్పుల ఊబిలోకి కూరుకుపోవడం వల్ల ఆటొ కార్మికులు ఆత్మహత్యలు చేసుకోవడం జరిగిందన్నారు .మ్యానిఫెస్టోలో చెప్పిన విధంగా ఆటొ కార్మికులకు సంవత్సరానికి 12000 రూ లు ఇస్తామని అలాగే ఆటొ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తామని చెప్పి సంవత్సరం దాటిన హామీని మాత్రం ప్రభుత్వం అమలు చేయలేదన్నారు. ఇప్పటికై కాంగ్రెస్ ప్రభుత్వం ఆటొ కార్మికులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఆత్మహత్యలు చేసుకున్న ఆటొ కార్మికుల కుటుంబాలకు పది లక్షలు ఇచ్చి ఆర్థికంగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు.సంవత్సరానికి 15000 రూపాయలు ఇవ్వాలని అన్నారు. జీవిత భీమా సౌకర్యాన్ని పది లక్షలకు పెంచాలని అన్నారు. ఆటొ యూనియన్ అధ్యక్షులు ఆల్లె శ్రీనివాస్ . ఆటొ యూనియన్ నాయకులు పులి నాగరాజు. బెజ్జంకీ సుమన్.ఎండీ కరీం.వంతడ్పుల శంకర్ సుధాకర్.శ్యాగా హరీష్. ఎరుకల రమేష్.మరియు ఆటొ యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

## రాష్టస్థాయికి ఎంపికైన డ్రైవర్ స్లీప్ అలర్ట్ సిస్టం...



బలగం టీవీ , సిరిసిల్ల :

సిరిసిల్ల పట్టణంలోని కుసుమ రామయ్య బాలుర ఉన్నత పాఠశాల ఆరో తరగతి విద్యార్థి భూమొల్ల శ్రీమాన్ గౌడ్, గైడ్ టీచర్ పాకాల శంకర్ గౌడ్ సహకారంతో తయారుచేసిన డ్రైవర్ స్లీప్ అలెర్ట్ సిస్టం రాజ్య స్తరియా బాల్ వైజ్ఞానిక ప్రదర్శన, రాష్ట్ర స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్ ట్రాన్స్పోర్ట్ మరియు కమ్యూనికేషన్ విభాగం లో ఎంపిక అయింది. ప్రమాదాల బారి నుండి ప్రజలను రక్షించే ఈ పరికరాన్ని ఆరో తరగతి విద్యార్థి తయారు చేయడంతో జ్యూరి మెంబర్లను ప్రత్యేకంగా ఆకర్షించి, రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైంది. రాష్ట్రస్థాయికి ఎంపికైన సందర్భంగా విద్యార్థి, టీచర్ను జిల్లా విద్యాశాఖ తరపున అభినందించి సన్మానం చేశారు. రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు మోతిలాల్ మరియు ఉపాధ్యాయ బృందం విద్యార్థిని ప్రత్యేకంగా అభినందించారు.

## అయ్యప్పస్వాములమహా పాదయాత్ర పూర్తి



బలగం టీవీ , బోయినిపల్లి

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం.కరీంనగర్ శ్రీ హరిహర అయ్యప్ప క్షేత్రంలో మహా పాదయాత్ర పూర్తిచేసుకుని తిరిగి వచ్చిన గడప నాగరాజు గురుస్వామి, డి.సంపత్ గురుస్వామిలకు మాల్కాపూర్ అయ్యప్ప సంఘం అధ్యక్షులు మల్లారపు వినోద్ కుమార్ స్వామి ఆధ్వర్యంలో శాలువాతో సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో పూజారి మంగళంపల్లి రాజేశ్వర శర్మ, డింగిరి చాణిక్య, రుద్రాక్ష కృష్ణ, గురుస్వామి నగరం శేఖర్, గురుస్వామి రవి నాయక్, బొల్లు నరేందర్ గురుస్వామి పాల్గొన్నారు.

## సర్పంచ్ల పెండింగ్ బిల్లులపై అసెంబ్లీలో ప్రశ్నించండి

### తెలంగాణ భవన్లో కేటీఆర్ను కలిసిన రాజన్న సిరిసిల్ల జిల్లా తాజా మాజీ సర్పంచులు

బలగం టీవీ , సిరిసిల్ల :

తమ పదవి కాలంలో గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి పనులకు సంబంధించి పెండింగ్లో ఉన్న బిల్లుల గురించి అసెంబ్లీ సమావేశాల్లో చర్చిం చవలసిందిగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ ను రాజన్న సిరిసిల్ల జిల్లా తాజా మాజీ సర్పంచులు కోరారు.శనివారం తెలంగాణ భవన్లో భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను రాజన్న సిరిసిల్ల జిల్లా తాజా మాజీ సర్పంచ్లు కలిసి, తమ సమస్యలను విన్నవించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ 2019-24 మధ్యకాలంలో సర్పంచులుగా తమ పదవీ కాలంలో పల్లె ప్రగతి, రైతు వేదిక, వైకుంఠ ధామం, డంపింగ్ యార్డ్, పల్లె ప్రకృతి వనము తదితర పలు అభివృద్ధి కార్యక్రమాలను విజయవంతంగా పూర్తి చేసినప్పటికీ, వాటికి సం బంధించిన బిల్లులు ఇంకా పెండింగ్లో ఉన్నాయని తెలిపారు. గత సంవత్సరం కాలంగా ఈ బిల్లుల విడుదల కోసం తమ వంతు పోరాటం చేస్తూనే ఉన్నామని, ప్రభుత్వం స్పందించకపోవడం దురదృష్ట కరమనిఅన్నారు. సకాలంలో బిల్లులు రాక చాలా మంది సర్పంచులు తీవ్రమైన మానసిక ఒత్తిడిని ఎదుర్కొంటు న్నా రని, అప్పుల భారం తట్టుకోలేక కొందరు ఆత్మహత్యలు చేసుకున్నారని వా రు ఆవేదన వ్యక్తం చేశారు. భార్య పిల్లలపై ఉన్న బంగారాన్ని తాకట్టు పెట్టి, భూములను అమ్ముకొని, ఆర్థిక ఇబ్బందుల్లో చిక్కుకున్నమని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం గడిచినా తమకు రావాల్సి న బిల్లు లను విడుదల చేయకపోవడం బాధాకరమని, ఇది ప్రభుత్వం నిర్లక్ష్యానికి నిదర్శనమనిఅన్నారు . బిల్లుల విడుదల కోసం అనేకసార్లు ప్రస్తుత ప్రభు త్వ దృష్టికి తీసుకెళ్లినా, ఎటువంటి స్పందన లేదని ఆవేదన వ్యక్తం చేశా రు.ఈ సమస్యను దృష్టిలో పెట్టుకొని, తమ ఆవేదనను అసెంబ్లీ సమా వేశాల్లో లేవనెత్తవలసిందిగా కేటీఆర్ ని కోరినట్లు తెలిపారు. తమ సమస్య లను అసెంబ్లీ సమావేశాల్లో లెవనెత్తుతామని కెటిఅర్ హామీ ఇచ్చారు అని అన్నారు.

